క్లుప్తంగా...

కిషన్‌రెడ్డిని కలిసిన కిసాన్‌మోర్చా నాయకులు



అబిడ్స్: బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు జి.కిషన్‌రెడ్డిని గోల్కొండ జిల్లా బీజేపీ కిసాన్‌మోర్చా అధ్యక్షుడు మాణిక్ ప్రభు, ప్రధాన కార్యదర్శి ముక్క కృష్ణాగుప్తా ఆదివారం కలిశారు. అబిడ్స్ కట్టిలమండిలోని పార్టీ కార్యాలయంలో కిషన్‌రెడ్డిని కలిసి బయోడేటా అందజేశారు. కార్వాన్ నియోజకవర్గం బీజేపీ టికెట్‌కై మాణిక్ ప్రభు తన బయోడేటాను కిషన్‌రెడ్డికి అందజేశారు. ఈ సందర్భంగా కిషన్‌రెడ్డిని సన్మానించారు.

పట్టు వస్త్రాల సమర్పణ



స్వామి వార్లకు పట్టువస్త్రాలు సమర్పిస్తున్న లాల్‌దర్వాజా ఆలయ కమిటీ ప్రతినిధులు

చాంద్రాయణగుట్ట: శ్రీశైలం భ్రమరాంబిక మల్లికార్జున స్వామి వార్లకు లాల్‌దర్వాజా సింహవాహిని మహంకాళి ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ఆదివారం పట్టువస్త్రాలు సమర్పించారు. ఆలయ కమిటీ మాజీ చైర్మన్లు వెంకటేష్, విష్ణుగౌడ్, మాణిక్ ప్రభుగౌడ్, రాజ్‌కుమార్‌యాదవ్, లక్ష్మీనారాయణగౌడ్, ప్రధాన కార్యదర్శి మారుతీ యాదవ్, ప్రతినిధులు వినోద్‌కుమార్, చంద్రకుమార్, శేషు నారాయణ తదితరులకు ఏఈఓ ప్రత్యేక స్వాగతం పలికారు. ఏటా బోనాల ఉత్సవాల అనంతరం శ్రీశైలం దేవస్థానం దర్శనం చేసుకోవడం ఆనవాయితీగా వస్తుందని పేర్కొన్నారు.

మైత్రి కమిటీ సేవలు అభినందనీయం



మైత్రి కమిటీ సభ్యులతో ఏసీపీలు చంద్రశేఖర్‌రెడ్డి, శ్రీనివాస్ తదితరులు

గోల్కొండ: స్థానిక పండుగలు, ఉత్సవాలు, శాంతియుతంగా జరగడంలో పీస్ అండ్ మైత్రి కమిటీ సభ్యులు ప్రశంసనీయమైన పాత్ర పోషిస్తున్నారని ఏసీపీలు చంద్రశేఖర్‌రెడ్డి, శ్రీనివాస్ అన్నారు. ఆదివారం వారు గోల్కొండకు వచ్చిన సందర్భంగా పలువురు పీస్ అండ్ మైత్రి కమిటీ సభ్యులు వారిని కలిశారు. షానవాజ్‌ఖాన్, షంషుద్దీన్ తదితరులున్నారు.

కడరాం విద్యాసాగర్‌కు ఘన నివాళి



కార్యక్రమంలో ఎంఎస్.ప్రభాకర్, వరుణ్‌కుమార్

నాంపల్లి: ఆలిండియా అంబేడ్కర్ యువజన సంఘం జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ కడరాం విద్యాసాగర్ ప్రథమ వర్ధంతి ఆదివారం చింతలబస్తీలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్సీ ఎంఎస్.ప్రభాకర్, ఆలిండియా అంబేడ్కర్ యువజన సంఘం జాతీయ అధ్యక్షుడు కె.వరుణ్‌కుమార్ అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన చిత్రపటానికి వారు పూలమాలను వేసి నివాళులర్పించారు. సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కె.వినయ్‌కుమార్, రాష్ట్ర ఉపాధ్యక్షుడు బేగరి రాజు, గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షుడు కర్క నాగరాజు, రాష్ట్ర కోశాధికారి ప్రమోద్‌కుమార్, రాష్ట్ర సహాయ కార్యదర్శి అప్పలరాజు, గ్రేటర్ హైదరాబాద్ ఉపాధ్యక్షుడు దినేష్, రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు బి.ప్రకాష్ పాల్గొన్నారు.

సీవరేజీ, వాటర్‌లైన్ నిర్మాణం చేపట్టాకే సీసీ రోడ్డు వేయాలి



జియాగూడ: డోర్‌బస్తీ నుంచి ఇమాంపురా వరకు గల రహదారిలో చేపట్టిన సీసీ రోడ్డు నిర్మాణం పనులకు ముందుగా నూతనంగా సీవరేజీ, వాటర్‌లైన్ల నిర్మాణం చేపట్టి పూర్తిచేయాలని ఇమాంపురా నవభారత్ సంఘం అధ్యక్షుడు మదిర సత్యనారాయణ డిమాండ్ చేశారు. ఈ మేరకు ఆదివారం ఎంపీ నిధులతో సీసీ రోడ్డు నిర్మాణం పనులు మొదలుకాగా ఇమాంపురా నవభారత్ సంఘం సభ్యులు, జియాగూడ కార్పొరేటర్ బోయిని దర్శన్ ఘటన స్థలానికి చేరుకుని నిరసన వ్యక్తం చేశారు. వినయ్‌కుమార్, సంతోష్‌కుమార్, మహేష్‌బాబు, జశ్వంత్‌కుమార్, బాలకిషన్, సాగర్, చాట్ల బాబు పాల్గొన్నారు.

తెలంగాణ సంక్షేమ పథకాలు దేశానికే ఆదర్శం

మంత్రి తలసాని శ్రీనివాస్‌యాదవ్



మంత్రి తలసాని, మమతా సంతోష్‌గుప్తా సమక్షంలో పార్టీలో చేరుతున్న మరాఠీలు

సుల్తాన్‌బజార్: తెలంగాణలో అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు దేశానికే ఆదర్శంగా నిలుస్తున్నాయని మంత్రి తలసాని శ్రీనివాస్‌యాదవ్ అన్నారు. సీఎం కేసీఆర్ అందజేస్తున్న సంక్షేమ పథకాలకు ఆకర్షితులై తెలంగాణ మరాఠీలు బీఆర్‌ఎస్ పార్టీలో చేరుతున్నారని మంత్రి తలసాని అన్నారు. గోషామహల్ నియోజకవర్గం బీఆర్‌ఎస్ నాయకురాలు మమతా సంతోష్‌గుప్తా ఆధ్వర్యంలో ఆదివారం జాంబాగ్‌లోని వీవీ.ఫంక్షన్‌హాల్‌లో ఏర్పాటు చేసిన తెలంగాణ మరాఠా ఏక్తా మంచ్ సపోర్టు కేసీఆర్ సభకు తలసాని ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మరాఠాలకు పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు. ఈ సందర్భంగా మంత్రి తలసాని మాట్లాడుతూ.. సీఎం కేసీఆర్ దేశంలో ఎక్కడ లేని విధంగా తెలంగాణ రాష్ట్రాన్ని అన్నిరంగాల్లో అభివృద్ధి దిశగా నడిపిస్తున్నారన్నారు. గోషామహల్ నియోజకవర్గంలో అన్ని కులమతాల వారు ఉన్నారని, వారిని తమ ప్రభుత్వం అన్నివిధాలుగా ఆదుకుంటుందన్నారు. రానున్న ఎన్నికల్లో గోషామహల్‌లో బీఆర్‌ఎస్ పార్టీకి మద్దతు ఇచ్చి గెలిపించాలని మరాఠలను కోరారు. కాంగ్రెస్, బీజేపీ చేయలేని అభివృద్ధిని సీఎం కేసీఆర్ 9 ఏళ్లల్లో చేశారన్నారు. ఇతర రాష్ట్రాల నుంచి వచ్చిన వారిని కూడా ఆదరిస్తున్నామన్నారు. గోషామహల్ నియోజకవర్గం ఇన్‌చార్జ్ నందకిశోర్ వ్యాస్, నాయకులు సంతోష్‌గుప్తా, ఆర్‌వీ మహేందర్ కుమార్, రాంచందర్ రాజు, ధన్‌రాజ్, వినోద్‌యాదవ్, మరాఠ నాయకులు సునిల్ పాటీల్ పాల్గొన్నారు.

షేక్‌పేట్‌లో వేగంగా అభివృద్ధి పనులు



షేక్‌పేట్ సీతారామాంజనేయ ఆలయంలో కేంద్ర మంత్రి జి.కిషన్‌రెడ్డి

గోల్కొండ: షేక్‌పేట్ డివిజన్‌లో అభివృద్ధి పనులు వేగంగా జరుగుతున్నాయని కేంద్ర మంత్రి, తెలంగాణ రాష్ట్ర బీజేపీ అధ్యక్షుడు కిషన్‌రెడ్డి అన్నారు. ఆదివారం ఆయన షేక్‌పేట్‌లోని దత్తాత్రేయనగర్ కాలనీలో కొత్తగా నిర్మించిన కమ్యూనిటీహాల్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. షేక్‌పేట్‌లో అభివృద్ధి పనులకు నిధులు కేటాయించడం జరిగిందన్నారు. కాలనీ సంక్షేమ సంఘాల వారి కోరిక మేరకు ఆయా కాలనీల్లో అన్ని రకాల అభివృద్ధి పనులు చేయించడం జరిగిందన్నారు. అంతకు ముందు ఆయన షేక్‌పేట్ సీతానగర్‌లోని శ్రీసీతారామంజనేయ ఆలయాన్ని సందర్శించి పూజల్లో పాల్గొన్నారు. బీజేపీ హైదరాబాద్ జిల్లా సెంట్రల్ అధ్యక్షుడు గౌతమ్‌రావు, షేక్‌పేట్ డివిజన్ బీజేపీ అధ్యక్షుడు శివకుమార్ తదితరులున్నారు.

వేతనంతో కూడిన సెలవులు ఇవ్వాలి



మంత్రి కొప్పుల ఈశ్వర్‌కు వినతిపత్రం అందజేస్తున్న దృశ్యం

చార్మినార్: ప్రభుత్వ డిగ్రీ కళాశాలల్లో పని చేస్తున్న ఎస్సీ, ఎస్టీ అధ్యాపకులకు రాష్ట్రంలోని వివిధ యూనివర్సిటీల్లో పీహెచ్‌డీ పూర్తి చేయడానికి రెండేళ్ల పాటు వేతనంతో కూడిన ప్రత్యేక సెలవులు ఇవ్వాలని తెలంగాణ ప్రభుత్వ కళాశాలల అధ్యాపక సంఘం ప్రతినిధులు డిమాండ్ చేశారు. ఈ మేరకు మంత్రి కొప్పుల ఈశ్వర్‌ను కలిసి వినతి పత్రం అందజేసినట్లు సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ఎన్. గోపీ, ప్రధాన కార్యదర్శి డాక్టర్ కడారు సురేందర్‌రెడ్డి తెలిపారు.

గ్రంథావిష్కరణ



గ్రంథాన్ని ఆవిష్కరిస్తున్న అతిథులు

సుల్తాన్‌బజార్: అనువాదం అంటే మూల రచయితలో పరకాయ ప్రవేశం చేసి మూలరచయిత భావానికి అనుగుణంగా అనువాదం చేయడం అంత సులువైన పని కాదని ప్రముఖ సాహితీ వేత్త, కేంద్ర ప్రభుత్వ నైపుణ్య సంస్థ హిందీ సలహాదారు అహల్య మిశ్రా అన్నారు. ఆదివారం సాయంత్రం బొగ్గుల కుంటాలోని తెలంగాణ సారస్వత పరిషత్ ఆడిటోరియంలో డాక్టర్ రాప్రోలు సుదర్శన్, తెలుగు వచనా కవితా సంకలనము సంప్రోక్షన అనే గ్రంథాన్ని హిందీలోకి ఎం.సేతుపతి మృగతృష్ణగా అనువాదించిన కావ్యా ఆవిష్కరణ సభ జరిగింది. ముఖ్యఅతిథిగా అహల్య మిశ్ర హాజరై గ్రంథాన్ని ఆవిష్కరించారు. ఈ సభకు విశిష్ట అతిథిగా హాజరైన అరసం పూర్వ ప్రధాన కార్యదర్శి డాక్టర్ ఏటుకూరి ప్రసాద్ ప్రసంగిస్తూ మూల రచయిత ప్రజల పక్షం వహించే అభ్యుదయ కవిత్వం రాస్తున్న మంచి కవి అని ఆయన కొనియాడారు. డాక్టర్ ఎం.రంగయ్య అనువాదం చక్కగా కుదిరిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో డానిత గంగూలీ, మౌలానా ఆజాద్, డాక్టర్ జీవి.రత్నాకర్, సుమన్‌లత, వసంత, డాక్టర్ సి.కామేశ్వరీ పాల్గొన్నారు.

జోరుగా కావడి యాత్ర



ధూల్‌పేట్ నుంచి కొనసాగిన కావడి యాత్ర

అబిడ్స్: లోధ్ క్షత్రియ సమాజ్ ఆధ్వర్యంలో కావడి యాత్ర జోరుగా నిర్వహించారు. లోధ్ కులస్థుల మహిళలు పెద్ద ఎత్తున తమ తలలపై కలశాలను పెట్టుకుని కావడి యాత్ర చేపట్టారు. శివుడిపై శ్లోకాలు చదువుతూ యాత్ర కొనసాగించారు. ధూల్‌పేట్ పురానాపూల్ వద్ద గోషామహల్ నియోజకవర్గం బీఆర్‌ఎస్ ఇన్‌చార్జ్ నందకిశోర్ వ్యాస్ బిలాల్, లోధ్ సమాజ్ అధ్యక్షుడు మహేష్ సింగ్, ముఖేష్ సింగ్, నరేందర్‌యాదవ్, శ్రీను గౌడ్, ఎ.రవి, చంద్రశేఖర్‌రెడ్డి, ఆనంద్ సింగ్, బల్‌దీప్ సింగ్, తుల్జా రామ్‌సింగ్, శంకర్‌సింగ్, అర్జున్‌సింగ్ తదితరులు స్వాగతం పలికారు.

ఉత్సాహంగా ఇన్వెస్టిచర్ వేడుకలు



వేడుకల్లో డాక్టర్ పద్మారావు, డాక్టర్ బి.విమల్ సుకుమార్, ఆర్.సత్యానందం

అబిడ్స్: విద్యార్థుల అభిరుచులకు అనుగుణంగా విద్యతో పాటు సాంస్కృతిక, సామాజిక రంగాల్లో కూడా తీర్చిదిద్దుతున్నామని మోడరేటర్స్ కమిషనరీ మెదక్ డయాసిస్ రైట్ రేవ్ డాక్టర్ కె.పద్మారావు పేర్కొన్నారు. అబిడ్స్‌లోని సెయింట్‌జార్జెస్ బాలుర పాఠశాలలో జరిగిన ఇన్వెస్టిచర్ సెర్మని వేడుకల్లో ఆయన పాల్గొని ప్రసంగించారు. విద్యార్థులకు ఉన్నత ప్రమాణాలతో కూడిన విద్యను బోధిస్తున్నట్లు తెలిపారు. విద్యతో పాటు క్రీడలు, సామాజిక సాంఘిక రంగాలు కూడా విద్యార్థులకు ఎంతో ముఖ్యమని అన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు పెద్ద ఎత్తున సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. తరగతుల టీమ్‌లీడర్లకు అభినందనలు చెప్పారు. విద్యార్థులను ఉత్తమ విద్యార్థులుగా తీర్చిదిద్దడమే తమ లక్ష్యమన్నారు. ఈ కార్యక్రమంలో ప్రొఫెసర్ డాక్టర్ బి.విమల్ సుకుమార్, స్పెషల్ ఆఫీసర్ ఆర్.సత్యానందం, ప్రిన్సిపాల్ లజ్వంతి తదితరులు పాల్గొన్నారు.

మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండాలి



అవగాహన కార్యక్రమంలో పాల్గొన్న పోలీసులు

బహదూర్‌పురా: మాదక ద్రవ్యాలకు ప్రతి ఒక్కరూ దూరంగా ఉండాలని కాలాపత్తర్ పోలీస్‌స్టేషన్ ఇన్‌స్పెక్టర్ డాలి నాయుడు అన్నారు. తాడ్‌బన్‌లో ఆదివారం డ్రగ్స్‌పై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. డ్రగ్స్, గంజాయి, హష్ ఆయిల్, గుట్కాలతో జీవితాలు నాశనం చేసుకోరాదన్నారు. స్టేషన్ పరిధిలో డ్రగ్స్‌పై గట్టి నిఘా కొనసాగుతుందన్నారు.

బేడ బుడగ జంగాలకు ప్రాధాన్యమివ్వాలి



సమావేశంలో బేడబుడగ జంగం ప్రతినిధులు

గన్‌ఫౌండ్రీ: రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో అన్ని రాజకీయ పార్టీలు బేడ బుడగ జంగాలకు సముచిత ప్రాధాన్యమివ్వాలని బేడ బుడగ జంగం చైతన్య వేదిక డిమాండ్ చేసింది. ఆదివారం సైఫాబాద్‌లోని శాంతిచక్ర క్యాంపెస్స్ హాల్‌లో తెలంగాణ బేడ బుడగ జంగం యువజన విభాగం ఆధ్వర్యంలో బుడగ జంగాల భవిష్యత్ కార్యాచరణ, చట్ట సభల్లో ప్రాధాన్యత అనే అంశంపై రౌండ్‌టేబుల్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా యువజన విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కల్యాణం శరత్‌చంద్ర మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రంలో అత్యధిక నియోజకవర్గాల్లో గెలుపు ఓటములను నిర్ణయించే స్థితిలో తమ జనాభ ఉన్నట్లు వెల్లడించారు. సెప్టెంబర్‌లో హైదరాబాద్‌లో భారీ బహిరంగ సభను నిర్వహిస్తున్నట్లు వెల్లడించారు. ఈ సమావేశంలో యూత్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు పి.శంకర్, బేడబుడగ సంఘాల నాయకులు డాక్టర్ ఎస్ఆర్.వెంకటేశం, జగదీశ్వర్, పోడిగంటి నర్సింహ, చింతల యాదగిరి, కె.నర్సింహ పాల్గొన్నారు.

ప్రతి ఇంటిపై తిరంగా జెండాను ఎగరవేయాలి

జియాగూడ: స్వాతంత్య్ర దినోత్సవం రోజున ప్రతి ఇంటిపై తిరంగా జెండాను ఎగరవేయాలని బీజేపీ తెలంగాణ రాష్ట్ర యువ మోర్చా ప్రధాన కార్యదర్శి అనంతకృష్ణ, గోల్కొండ జిల్లా నగర కార్యవర్గ సభ్యుడు గంజి రఘునాథ్ అన్నారు. ఈ మేరకు ఆదివారం ప్రధాని మోదీ పిలుపుమేరకు కేసరినగర్, దరియాబాగ్, పంచ్‌బై అలావా, క్రాంతిభవన్ తదితర ప్రాంతాల్లో మహిళలకు ఇంటింటికీ పూల మొక్కలను, యువకులకు జాతీయ జెండాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో గోల్కొండ జిల్లా స్వచ్ఛభారత్ సెల్ కో కన్వీనర్ తైలం సందీప్ సాగర్, సంఘసేవకుడు కార్తీక్, రాజు, నాగేష్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

జాతీయ జెండాలతో బీజేపీ ప్రదర్శన

చార్మినార్: పంద్రాగస్టు వేడుకలను పురస్కరించుకుని ప్రతి ఒంటిపైన జాతీయ జెండాలను ఏర్పాటు చేయాలని చార్మినార్ నియోజకవర్గం బీజేపీ కాన్‌టెస్టెడ్ ఎమ్మెల్యే ఉమామహేంద్ర కోరారు. హర్ ఘర్ తిరంగా కార్యక్రమంలో భాగంగా చార్మినార్ బీజేపీ కన్వీనర్ సురేందర్ ఆధ్వర్యంలో ఆదివారం పురానాపూల్ దర్వాజ తదితర ప్రాంతాల్లో జాతీయ జెండాలను ఏర్పాటు చేసి ప్రదర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రతి ఇంటిపై మువ్వన్నెల జెండాను ఎగుర వేసి జాతీయతను చాటుదామన్నారు. బీజేపీ నాయకులు నరేందర్, కునాల్‌రావు పాల్గొన్నారు.



కేసరినగర్‌లో..



పురానాపూల్‌లో..

ఉత్తర భారతీయులకు అండగా బీఆర్‌ఎస్ ప్రభుత్వం



వేడుకల్లో బీఆర్‌ఎస్ నాయకుడు ఆశీష్‌కుమార్ యాదవ్ తదితరులు

అబిడ్స్: ఉత్తర భారతీయులకు అండగా బీఆర్‌ఎస్ ప్రభుత్వం కృషి చేస్తుందని గోషామహల్ నియోజకవర్గం బీఆర్‌ఎస్ నాయకులు ఆశీష్‌కుమార్‌యాదవ్ పేర్కొన్నారు. గోషామహల్ నియోజకవర్గం మినీ ఇండియా అని ఆయన అన్నారు. ధూల్‌పేట్‌లో నిర్వహించిన కావడి యాత్రలో పాల్గొని ప్రసంగించారు. ఉత్తర భారతీయుల కోసం ప్రభుత్వం అండగా ఉండి వారి అభివృద్ధికి, వారి సంక్షేమానికి ముందుంటానన్నారు.

ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా

ఎమ్మెల్సీ పల్లా రాజేశ్వర్‌రెడ్డి



మాట్లాడుతున ఎమ్మెల్సీ పల్లా రాజేశ్వర్‌రెడ్డి

సుల్తాన్‌బజార్: వైద్య ఆరోగ్యశాఖలో పనిచేస్తున్న కాంట్రాక్ట్ ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులకు తగిన వేతనాలు అందించేలా ప్రభుత్వం కృషి చేస్తుందని ఎమ్మెల్సీ పల్లా రాజేశ్వర్‌రెడ్డి అన్నారు. వైద్య ఆరోగ్య శాఖ ఔట్‌సోర్సింగ్ కాంట్రాక్ట్ ఎంప్లాయిస్ యూనియన్ ఆధ్వర్యంలో వైద్య ఆరోగ్యశాఖ ఔట్‌సోర్సింగ్ జేఏసీ ఆధ్వర్యంలో ఆదివారం కోఠి డీఎంహెచ్‌ఎస్ ప్రాంగణంలో రాష్ట్ర మహా సభ నిర్వహించారు. ముఖ్యఅతిథిగా పల్లారాజేశ్వర్ రెడ్డి హాజరై ప్రసంగించారు. దేశంలోని ఏ రాష్ట్రంలో లేని విధంగా కాంట్రాక్ట్ ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులకు తగిన వేతనాలు అందిస్తున్నామన్నారు. ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి ముఖ్యమంత్రితో చర్చిస్తామని హామీ ఇచ్చారు. బీఆర్‌టీఏ రాష్ట్ర అధ్యక్షుడు రాంబాబు యాదవ్ మాట్లాడుతూ.. కాంట్రాక్ట్ ఔట్‌సోర్సింగ్ ఉద్యోగుల సమస్యలను పరిష్కరించేందుకు ప్రభుత్వం సానుకూలంగా ఉందన్నారు. కనీస వేతన బోర్డు చైర్మన్ నారాయణ, సభ్యులు శివశంకర్, సంఘం రాష్ట్ర అధ్యక్షుడు శ్రీనివాస్, వర్కింగ్ ప్రెసిడెంట్ మహ్మద్ రఫీ, కోశాధికారి సుభాష్, శాంతికుమార్, నర్సింగ్‌రావు, వెంకట్‌నారాయణ పాల్గొన్నారు.

సంక్షేమ పథకాలతోనే బీఆర్‌ఎస్‌కు ఆదరణ



నందకిశోర్ వ్యాస్ బిలాల్ ఆధ్వర్యంలో బీఆర్‌ఎస్‌లో చేరుతున్న పలువురు నాయకులు

అబిడ్స్: సంక్షేమ పథకాలకు ఆకర్షితులై పలు పార్టీల నాయకులు బీఆర్‌ఎస్‌పై ఆదరణ చూపుతున్నారని గోషామహల్ నియోజకవర్గం బీఆర్‌ఎస్ ఇన్‌చార్జ్ నందకిశోర్ వ్యాస్ బిలాల్ పేర్కొన్నారు. బీఆర్‌ఎస్ ప్రభుత్వ ప్రగతి, అభివృద్ధి, సంక్షేమంతో పలు పార్టీల నాయకులు, కార్యకర్తలు బీఆర్‌ఎస్‌లో చేరుతున్నారన్నారు. జాంబాగ్ ప్రాంతంలో కాంగ్రెస్ పార్టీకి చెందిన పలువురు నాయకులు, కార్యకర్తలు బీఆర్‌ఎస్‌లో చేరారు. నందకిశోర్ వ్యాస్ బిలాల్ మాట్లాడుతూ.. నియోజకవర్గంలో పార్టీ నెంబర్–1 స్థాయిలో ఉందన్నారు. అన్ని ప్రభుత్వ పథకాలను ప్రజలకు అందిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో మహ్మద్ కమలుద్దీన్, అనిత, ధన్‌రాజ్, అంబిక, జ్యోతి, యోగేష్ యాదవ్ పాల్గొన్నారు.

‘బాస్’ సేవలు భేష్



బండారు దత్తాత్రేయను కలిసిన కార్పొరేటర్ శంకర్ యాదవ్, బాస్ ప్రతినిధులు

అఫ్జల్‌గంజ్: వివిధ కారణాలతో తల్లిదండ్రులను కోల్పోయిన అనాథ చిన్నారులను అక్కున చేర్చుకొని, మరోపక్క వరద ప్రభావిత బాధిత కుటుంబాలకు భాగ్యనగర్ అయ్యప్ప సేవా సంస్థ (బాస్) అండగా నిలవడం గొప్ప విషయమని హరియాణ గవర్నర్ బండారు దత్తాత్రేయ అన్నారు. ఇటీవల కురిసిన భారీ వర్షాలకు ములుగు జిల్లా మేడారం, రెడ్డిగూడెంలో వరద వల్ల సర్వస్వం కోల్పోయిన దాదాపు 200 కుటుంబాలకు ఉస్మాన్‌గంజ్‌లోని బాస్ కార్యాలయం నుంచి ఒక్కో కుటుంబానికి సుమారు 15 రోజులకు సరిపడే నిత్యావసర సరుకులు, వంట పాత్రలు, చిన్నారులకు నోట్ పుస్తకాలు, దుప్పట్లను అందజేశారు. బేగంబజార్ కార్పొరేటర్ గొంటి శంకర్‌యాదవ్, బాస్ అధ్యక్షుడు క్యాతం రాధాకృష్ణ, ప్రధాన కార్యదర్శి విజయ్ భాస్కర్, కోశాధికారి మెడిశెట్టి రాకేష్ ప్రతినిధులతో కలిసి బండారు దత్తాత్రేయను కలిశారు. ఈ సందర్భంగా బాస్ ప్రతినిధులను ఆయన అభినందించారు. విజయేందర్‌రెడ్డి, నర్సింగ్, దేవేందర్, వేణుగోపాల్, కల్యాణ్, గంగాధర్, రాజేశ్వర్ పాల్గొన్నారు.

నేడు విద్యుత్ ఉండని ప్రాంతాలు

చార్మినార్: పాతబస్తీలోని పలు ప్రాంతాల్లో సోమవారం విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని ఫలక్‌నుమా సీబీడీ ఏడీఈ ఓ ప్రకటనలో తెలిపారు. ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు తానాజీనగర్ విద్యుత్ ఫీడర్ పరిధిలోని పలు ప్రాంతాల్లో, మధ్యాహ్నం 12 గంటల నుంచి 2 గంటల వరకు నీలం సెంటర్ పరిధిలో మధ్యాహ్నం 12గంటల నుంచి ఒంటిగంట వరకు గుంటల్ షా దర్గా, ఫాతిమానగర్‌లో అంతరాయం ఉంటుందన్నారు.

ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి



ప్రజా సమస్యలు వింటున్న ఎమ్మెల్యే కౌసర్

గోల్కొండ: ప్రజా సమస్యల పరిష్కారానికి మజ్లిస్ పార్టీ నిరంతరం కృషి చేస్తుందని ఎమ్మెల్యే కౌసర్ మొహియుద్దీన్ అన్నారు. ఆదివారం ఆయన కార్వాన్ నియోజకవర్గంలోని నానల్‌నగర్, కార్వాన్, టోలిచౌకిలలో పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన ఆయా ప్రాంతాల వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. తమ పార్టీకి అన్ని వర్గాల ప్రజల మద్దతు ఉందని అందువల్లే తమ పార్టీకి సెక్యూలర్ పార్టీగా ప్రజలు ముద్రవేశారన్నారు. మజ్లిస్ పార్టీ నేడు ఇతర రాష్ట్రాల్లో కూడా విస్తరించిందని ఆయా రాష్ట్రాల స్థానిక సంస్థలతో పాటు శాసన సభలో కూడా మజ్లిస్ ప్రాతినిత్యం వహిస్తుందని ఆయన గుర్తుచేశారు. ఎప్పుడు ఎక్కడ సమస్య తలెత్తిన తాను వెంటనే అక్కడ హాజరై సమస్య పరిష్కరించేందుకు కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో నానల్‌నగర్ కార్పొరేటర్ మహ్మద్ నసీరుద్దీన్ తదితరులున్నారు.

పారిశుద్ధ్య కార్మికులకు నిత్యావసరాల పంపిణీ



పారిశుద్ధ్య కార్మికులకు దుస్తులు, నిత్యావసరాలు అందజేస్తున్న ఎమ్మెల్యే రఘునందన్‌రావు, దేవర వంశీ

గోల్కొండ: దివంగత కార్పొరేటర్ దేవర కరుణాకర్ పార్టీ బలోపేతానికి ఎంతో కృషి చేశారని ఎమ్మెల్యే రఘునందన్‌రావు అన్నారు. గుడిమల్కాపూర్ దివంగత కార్పొరేటర్ దేవర కరుణాకర్‌కు ఆదివారం గుడిమల్కాపూర్‌లో నివాళులర్పించారు. ఈ సందర్భంగా బీజేపీ నాయకుడు దేవర వంశీ ఆధ్వర్యంలో పారిశుద్ధ్య కార్మికులకు నిత్యావసరాలు, దుస్తులు పంపిణీ చేశారు. ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. జీవితాంతం బీజేపీ కోసమే పని చేసిన దేవర కరుణాకర్ వేలాది మంది యువతకు మార్గనిర్దేశం చేశారన్నారు. బీజేపీ నాయకులు దేవర వంశీ, ప్రభు పూజారీ, అశ్విన్ తదితరులున్నారు.

దిష్టి బొమ్మ దహనాన్ని అడ్డుకున్న పోలీసులు



చార్మినార్: బీఆర్‌ఎస్ పార్టీతో కుమ్మక్కైన మజ్లిస్ పార్టీ పాతబస్తీలో ఎలాంటి అభివృద్ధి కార్యక్రమాలు జరుగకుండా అడ్డుకుంటోందని బీజేపీ నాయకులు హస్మత్ అలీ ఆరోపించారు. పాతబస్తీలో అభివృద్ధి జరగకపోవడాన్ని నిరసిస్తూ ఆయన ఆదివారం చార్మినార్ ఆర్టీసీ బస్టాండ్ వద్ద బీఆర్‌ఎస్, మజ్లిస్ పార్టీ దిష్టి బొమ్మలను దహనం చేసే ప్రయత్నం చేశారు. విషయం తెలిసిన వెంటనే హుస్సేనీఆలం పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని దిష్టి బొమ్మ దహనం చేయకుండా అడ్డుకుని ఆయనతో పాటు మరో బీజేపీ నాయకులు జునైద్‌లను అదుపులోకి తీసుకుని పోలీస్ స్టేషన్‌కు తరలించారు. ఆయన మాట్లాడుతూ.. నగరంలోని అన్ని ప్రాంతాల్లో మెట్రో రైలు ప్రయాణీకులకు అందుబాటులో ఉండగా.. ఇప్పటి వరకు పాతబస్తీలో దాని ఊసే లేదన్నారు.

గోల్కొండలో పారిశుద్ధ్య పనులు



గోల్కొండ డెక్కన్‌పార్కు వద్ద పనులు నిర్వహిస్తున్న దృశ్యం

గోల్కొండ: గోల్కొండ కోటలో పంద్రాగస్టు వేడుకలను పురస్కరించుకోని బల్దియా వారు మూడు రోజుల నుంచి గోల్కొండ కోటకు వచ్చే అన్ని రహదారులను సుందరంగా తీర్చిదిద్దుతున్నారు. లంగర్ హౌస్ నుంచి రాందేవ్‌గూడ మీదుగా కోటకు వచ్చే రోడ్డుకు ఇరువైపుల పిచ్చి మొక్కలను తొలగించడంతో పాటు వ్యర్థాలు డంపింగ్ కాకుండా అధికారులు అవసరమైన చర్యలు తీసుకుంటున్నారు. అదేవిధంగా మోతీదర్వాజ వద్దగల కందకం పరిసరాలను కూడా అధికారులు శుభ్రం చేశారు. వీఐపీలు ఎక్కువగా వచ్చే బంజారా దర్వాజ పరిసరాలను కూడా భారీ ఎత్తున శుభ్రం చేస్తున్నారు. టోలిచౌకి, నానల్‌నగర్, షేక్‌పేట్ బస్టాప్ తదితర ప్రాంతాల్లోని రోడ్డు డివైడర్లల్లో ఉన్న పిచ్చి మొక్కలను తొలగించి కొత్త పూల కుండీలను ఏర్పాటు చేస్తున్నారు.